క్లుప్తంగా

సాలూర పీహెచ్‌సీ పరిశీలన



బోధన్: సాలూర పీహెచ్‌సీలో ఇటీవల పైకప్పు ఊడిపడటంతో, ఆస్పత్రికి తాళం వేశారు. దీంతో వైద్య సేవలకు అంతరాయం ఏర్పడంతో శుక్రవారం సాక్షిలో 'త్రుటిలో తప్పిన ప్రమాదం' శీర్షికన వార్త ప్రచురితమైంది. వైద్యారోగ్య శాఖ అధికారులు స్పందించి, డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజుగౌడ్ ఆస్పత్రిని సందర్శించారు. వైద్య సేవలకు అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. తాత్కాలికంగా ఆస్పత్రి భవనానికి ఆనుకుని ఉన్న కొత్త భవనంలోకి ఆస్పత్రిని తరలిస్తామన్నారు.

కాల్వను సర్వే చేయాలి

మాక్లూర్: కబ్జాకు గురైన నిజాంసాగర్ 68వ డిస్ట్రిబ్యూటరీ కాల్వను సర్వేచేయించాలని ఏఐకేఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శుక్రవారం రైతులతో కలిసి తహసీల్దార్ శేఖర్‌కు వినతిపత్రం అందించారు. దాస్‌నగర్ వద్ద ఉన్న నిజాంసాగర్ ప్రధాన కాల్వ నుంచి పూలాంగ్ వాగు వరకు సుమారు 2 కిలోమీటర్ల పొడవునా కాల్వ కబ్జాకు గురైనందున వర్షాకాలంలో ఇబ్బందులు ఎదరవుతున్నాయని వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. నాయకులు దుడ్డు గంగాధర్, దిలీప్, అశోక్ ఉన్నారు.

రోడ్లపై గుంతల పూడ్చివేత

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని పలు కాలనీల్లో రోడ్లపై ఏర్పడిన గుంతలను శుక్రవారం మున్సిపల్ అధికారులు మరమ్మతులు చేపట్టి, పూడ్చివేశారు. పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య, కమిషనర్ రాజు పరిశీలించారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా రోడ్లకు మరమ్మతులు చేపట్టినట్లు లావణ్య తెలిపారు. కౌన్సిలర్ ఆకుల సంగీత, బారడ్ రమేష్ తదితరులు ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

ఆర్మూర్‌టౌన్: ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేష్ అన్నారు. ఆర్మూర్‌లో శుక్రవారం వైద్యశాఖ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా కాలనీల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని వారు ప్రజలకు సూచించారు. అధికారులు సాయి, శాంత, ఆనంద్, కమల విజయశ్రీ, నరేందర్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం చేపూర్, గోవింద్‌పేట్, పెర్కిట్, మామిడిపల్లి గ్రామాల్లో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సిబ్బంది మోహన్, శ్యామల, రాణి, గణేష్, అరుణ, కవిత, శోభ, వాణిశ్రీ, సువర్ణ, విజయ, జగదీశ్వర్ పాల్గొన్నారు.

పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్



బోధన్: సాలూర మండలంలోని హున్సా మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల వంటకాలను కార్యక్రమంలో ప్రదర్శించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ చీల శంకర్, గ్రామ పెద్దలు వంటకాలను పరిశీలించి విద్యార్థినులను అభినందించారు. అనంతరం బదిలీలపై వచ్చిన ఇంగ్లిష్, ఫిజిక్స్ టీచర్లను సన్మానించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రుక్మిణి, ఎంపీహెచ్ఎస్ మాజీ చైర్మన్ నారాయణ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఐటీఐలో స్పాట్ అడ్మిషన్లు

కమ్మర్‌పల్లి: బషీరాబాద్‌లోని ఐటీఐ కళాశాలలో ఈ నెల 11నుంచి 20వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కోటిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో 111 సీట్లు మిగిలిపోయాయని, ఎస్ఎస్‌సీ పాస్ అయిన అభ్యర్థులు అర్హులు కాగా, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎల్ఐసీ వారోత్సవాల ముగింపు

ఆర్మూర్ టౌన్: పట్టణంలో శుక్రవారం ఎల్ఐసీ 68 వారోత్సవాల ముగింపు కార్యక్రమం బ్రాంచ్ మేనేజర్ ఎల్.సక్రు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్ హాజరై, మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులలో ఎల్ఐసీ అనేది ప్రతి ఒక్కరికీ అవసరమని తెలియజేశారు. సిబ్బంది ఆనంద్, శ్రీనివాస్,వన్నెల్‌దేవి రాము ఉన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

పెర్కిట్/ఆర్మూర్‌టౌన్: పెర్కిట్ తెలుగు మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. మున్సిపల్ కమిషనర్ రాజు, వైస్ చైర్మన్ షేక్ మున్ను, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఆర్మూర్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్‌గ్రీన్ ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులను శుక్రవారం సత్కారించారు.

పర్యావరణ హితం.. మట్టి గణపతి



అమ్రాద్‌లో విద్యార్థులకు మట్టిగణపతులను అందజేస్తున్న డీఈవో దుర్గాప్రసాద్



ఆర్మూర్ పట్టణంలో..



ఆలూర్‌లో తయారు చేసిన మట్టి గణపతులతో విద్యార్థులు



ఆర్మూర్‌లో మట్టి గణపతులను వితరణ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజు



రెంజల్‌లో..



నందిపేట శ్రీకేదారీశ్వర ఆశ్రమంలో..

సాక్షి నెట్‌వర్క్: పర్యావరణ పరిరక్షణకు తాము సైతం అంటూ విద్యార్థులు వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులను తయారు చేశారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో శుక్రవారం మట్టిగణపతులను తయారు చేసి, పంపిణీ చేశారు. విద్యార్థులు వివిధ రూపాల్లో తయారు చేసిన గణేశుడి ప్రతిమలు ఎంతో ఆకట్టుకున్నాయి. మాక్లూర్ మండలం అమ్రాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు రమేష్ విద్యార్థులతో గత కొన్ని రోజులుగా మట్టి గణపతులను తయారు చేయించాడు. డీఈవో దుర్గాప్రసాద్ చేతుల మీదుగా విద్యార్థులకు మట్టి గణపతులను అందజేశారు. ఆర్మూర్‌లోని చిన్నబజార్‌లో శుక్రవారం సేవ్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతులను అందజేశారు. మంగి రాములు మహారాజ్, అగ్గుస్వామి మహారాజ్, మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులు ఉన్నారు.

రెంజల్‌లోని గౌరీసుత గణేశ్ మండలి ఆధ్వర్యంలో స్థానికులకు మట్టి గణపతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై సాయన్న మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షనకు ప్రతీ ఒక్కరు ముందుకు రావాలన్నారు. మట్టి గణపతులను ప్రతిష్ఠించడం శ్రేష్ఠమన్నారు. గౌరీసుత గణేశ్ మండలి వారు మట్టి ప్రతిమలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కమ్మర్‌పల్లి మండలం కోనాసముందర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బంకమట్టితో గణపతి ప్రతిమలు తయారు చేశారు. పీఓపీ గణపతి విగ్రహాలతో పర్యావరణం విషతుల్యంగా మారుతుందని అందరికి చాటి చెప్పడానికే విద్యార్థులతో బంకమట్టితో గణపతి విగ్రహాలను తయారు చేయించామని హెచ్ఎం తెలిపారు.



బోధన్ పట్టణంలో..

వేల్పూర్ మండలం అంక్సాపూర్ ఉన్నత పాఠశాలలో మట్టి గణపతులను తయారు చేసి వితరణ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అంక్సాపూర్ గ్రామంలో..



కోనాసముందర్‌లో..



రాణాకలాన్ గ్రామంలో..

ఆదర్శం దేవియూత్ సొసైటీ

పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్‌లోని దేవి యూత్ సొసైటీ సభ్యులు పర్యావరణ హితమే తమ అభిమతంగా పది సంవత్సరాలుగా మట్టితో తయారు చేసిన వినాయకున్ని ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. సొసైటీలో 60 మంది సభ్యులుగా ఉన్నారు. ప్రతి నెల రెండవ శనివారం సభ్యులు తలా రూ.200 చొప్పున జమా చేసిన సొమ్మును గణేష్, దేవి నవరాత్రుల ఉత్సవాలకు ఖర్చుచేస్తున్నారు. అలాగే వినాయక చవితి రోజున గ్రామంలో 500 మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను అందజేస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నారు. దీంతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రస్తుతం మట్టితో 8 అడుగుల ఎత్తు కలిగిన వినాయకున్ని ఉత్సవాలకు సిద్ధం చేయిస్తున్నారు.

రుద్రూర్ సార్వజనిక్ 74వ వార్షికోత్సవం

రుద్రూర్: మండల కేంద్రంలో వినాయకచవితి రోజున సార్వజనిక్ గణేష్ మండలి 74వ వార్షికోత్సవం, నవయుగ గణేష్ మండలి 50ఏళ్ల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహించేందుకు సన్నహాలు చేస్తున్నారు. ఈ రెండు కమిటీలు గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూనే మరోవైపు సుందరమైన విఠలేశ్వర స్వామి, శ్రీలక్ష్మీ గణపతి ఆలయాలను నిర్మించాయి. ఆయా కమిటీల ఆధ్వర్యంలో ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. వీటిని తిలకించేందుకు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి తరలివస్తారు.

రైతులకు రుణాల అందజేత

మాక్లూర్: మాక్లూర్ సొసైటీలో శుక్రవారం రుణమాఫీ పొందిన 48మంది రైతులకు రూ.42లక్షల 67వేల రుణాల చెక్కులను చైర్మన్ బూరోల్ల అశోక్ అందజేశారు. అలాగే కొత్తగా మంజూరైన 22 మంది రైతులకు రూ: 12 లక్షల 22వేల రుణాలను అందజేశారు. సీఈవో ప్రవీణ్, వైస్ చైర్మన్ శేఖర్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



ఆర్మూర్ పట్టణంలో స్వీట్లు తినిపించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు



నందిపేటలో..

ఆర్మూర్ టౌన్/ఎడపల్లి/నందిపేట్(ఆర్మూర్): ఆర్మూర్‌లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు కాలుస్తూ, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. జిల్లాకు చెందిన మహేష్ కుమార్ గౌడ్‌కు పీసీసీ పదవి రావడంపై వారు హర్షం వ్యక్తం చేస్తూ, పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెలదేవి లావణ్య, శ్రీనివాస్, వైస్ చైర్మన్ షేక్ మున్ను, సాయిబాబాగౌడ్, వెంకటగిరి, కోల వెంకటేష్ ఉన్నారు. అలాగే నందిపేట, ఎడపల్లిలో పార్టీ నేతలు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి పెట్టారు. నాయకులు మోహన్‌రావు, సాయికృష్ణరెడ్డి, సాయిరాం, జాకీర్ హుస్సేన్, సాయినాథ్ గౌడ్, శ్రీనివాస్, పోశెట్టి, రాజేశ్వర్, లింగమయ్య, గోపి పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానం ప్రవేశపెట్టాలి



బాల్కొండ: ఎస్సీ రిజర్వేషన్లలో క్రిమీలేయర్ విధానం ప్రవేశపెట్టాలని దళిత వికాస సమితి రాష్ట్ర అధ్యక్షుడు కిన్నెర సిద్దార్థ డిమాండ్ చేశారు. దళిత వికాస సమితి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా నుంచి చేపట్టిన పాదయాత్ర శుక్రవారం ముప్కాల్, బాల్కొండ మండలాలకు చేరుకుంది. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ.. దళిత వర్గాల్లో ఉన్న అసలైన పేదవారికి రిజర్వేషన్లు దక్కాలంటే క్రిమిలేయర్ విధానంను వెంటనే ప్రవేశపెట్టాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిట్ల గంగాధర్, నాయకులు సాయికుమార్, రమేశ్, శ్రీకాంత్, కార్తిక్, రాజన్న పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

నవీపేట: గణేష్ ఉత్సవాలను ప్రజలు ప్రశాతంగా జరుపుకోవాలని నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ సతీష్ సూచించారు. మండల కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. మండపాల నిర్వాహకులు కచ్చితంగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని పోలీసులకు సహకరించాలని సూచించారు. లేనిపోని పుకార్లను నమ్మవద్దని, వదంతులపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎస్సై వినయ్, మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



కూలిన ఇళ్ల పరిశీలన



చందూరులో కూలిన ఇంటిని పరిశీలిస్తున్న మండల రెవెన్యూ అధికారులు

వర్ని: ఉమ్మడి వర్ని మండలంలో భారీ వర్షాలకు సుమారు 60 ఇళ్లు నేలమట్టమైనట్లు రెవెన్యూ అధికారులు వెల్లడించారు. శుక్రవారం వారు ఆయా ప్రాంతాల్లో పర్యటించి, బాధిత కుటుంబాల వివరాలను సేకరించారు. నివేదికను కలెక్టర్‌కు పంపించనున్నట్లు తహసీల్దార్ సాయిలు వెల్లడించారు.

బాల్కొండ: ముప్కాల్‌లో గురువారం గ్రామానికి చెందిన కట్ట మహేశ్ కుమార్ ఇల్లు పాక్షికంగా కూలిపోయింది. శుక్రవారం రెవెన్యూ అధికారులు ఇంటిని పరిశీలించి, నష్టం అంచన వేశారు.

దెబ్బతిన్న పంటలు..



కందకుర్తిలో నీట మునిగిన పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

రెంజల్(బోధన్): మండలంలో భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటలను శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు సూచనలు అందించారు. నీట మునిగిన పంటలను కాపాడుకునేందుకు రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని వివరించారు. ఏవో లక్ష్మీకాంత్‌రెడ్డి, ఏఈవోలు అజయ్, గోపీకృష్ణ ఉన్నారు.

కొట్టుకుపోయిన కల్వర్టులు.. నిలిచిన రాకపోకలు



పోచంపల్లి-అంక్సాపూర్ గ్రామాల మధ్య ధ్వంసమైన కల్వర్టు




రామన్నపేట్ గ్రామం వద్ద..

వేల్పూర్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పోచంపల్లి, రామన్నపేట్ గ్రామాలకు ఉన్న కల్వర్టులు కొట్టుకుపోయాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలకు ఇతర గ్రామాలతో రాకపోకలు నిలిచిపోయాయి. పడగల్ నవాబు, ఊర చెరువు నుంచి వచ్చిన భారీ వరదనీటితో ముత్యాల వాగు పొంగి ప్రవహించింది. వరద ఉధృతికి లోలెవల్ కల్వర్టు ధ్వసంమైంది. దీంతో పోచంపల్లి నుంచి అంక్సాపూర్ హైస్కూలుకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేల్పూర్‌కు దగ్గరలో ఉన్న కల్వర్టు మోతె పెద్దచెరువు వరదనీటి తాకిడికి కొట్టుకుపోయింది. దీంతో రామన్నపేట్ గ్రామస్తులకు వేల్పూర్‌కు చేరడానికి మార్గం లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, హైలెవర్ వంతెనలు నిర్మించి, సమస్యకు పరిష్కారం చూపాలని పోచంపల్లి, రామన్నపేట్ గ్రామస్తులు కోరుతున్నారు.

ఆలయంలో అన్నదానం

బాల్కొండ: మండల కేంద్రంలోని నిమిషాంబదేవీ ఆలయంలో శుక్రవారం నకాశీ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	సరిపోదా శనివారం (తెలుగు) - 10.25, 2.00, 5.35, చిన్న కథ కాదు (తెలుగు) - 9.10
స్క్రీన్-2 –	ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ (తెలుగు)- 11.00, 2.45, 6.30, 10.15
స్క్రీన్-3 –	చిన్న కథ కాదు - 12.00, 3.05, 6.10, ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ - 9.15
స్క్రీన్-4 –	సరిపోదా శనివారం- 11.30, 3.05, 6.40, 10.15

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతాపషియస్) నిజామాబాద్

స్క్రీన్-1	సరిపోదా శనివారం(తెలుగు) -10.10, 1.15, 4.20,7.30, 10.40
స్క్రీన్-2	గబ్బర్‌సింగ్(తెలుగు)-10.30,1.30 4.30,7.30,10.30
స్క్రీన్-3	తంగలాన్(తెలుగు)-11.50 సరిపోతు శనివారం(తెలుగు)-3.10 6.45,10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	స్త్రీ-2(హిందీ)-12.15,3.30,6.45 గబ్బర్‌సింగ్(తెలుగు)-10.20
స్క్రీన్-2	స్త్రీ-2(హిందీ)-12.00,3.15,6.30, 9.45
స్క్రీన్-3	కాలం రాసిన కథలు(తెలుగు)-10.05 కమిటీకుర్రోళ్లు(తెలుగు)--1.10 నేను కీర్తన(తెలుగు)-4.25 ఆయ్(తెలుగు)-7.40 స్త్రీ-2(హిందీ)-10.45
స్క్రీన్ -4	సీతారాం సీత్రాలు(తెలుగు)-9.40 సరిపోదా శనివారం(తెలుగు)-12.30 తంగలాన్(తెలుగు)-4.05 డిమోంటీకాలనీ-2(తెలుగు)-7.25,10.35
లలితామహాల్	సరిపోదా శనివారం(తెలుగు)
దేవి	తంగలాన్(తెలుగు)-11.00,2.15,6.00 గబ్బర్‌సింగ్(తెలుగు)- 9.15 (రాత్రి)
నటరాజ్	గబ్బర్‌సింగ్(తెలుగు)
విజయ్	గబ్బర్‌సింగ్(తెలుగు)-11.00, 2.15, 6.00 -మిస్టర్ బచ్చన్(తెలుగు)-9.00

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,400	వెండి (కిలో)	90,200
22 క్యారెట్స్	68,635		

– నిజామాబాద్ బిజినెస్

సంక్షిప్తం

రుద్రూర్ ఏవోకు సన్మానం

రుద్రూర్: మండల వ్యవసాయాధికారి నగేష్ రెడ్డి బదిలీపై అదిలాబాద్ వెళ్లారు. ఈసందర్భంగా శుక్రవారం ఆయనను మండల నాయకులు, రైతులు సన్మానించారు. నాయకులు సరోజి గంగారాం, పత్తి రాము, అక్కపల్లి నాగేందర్, తోట సంగయ్య, నట్కరి సాయిలు, పత్తి లక్ష్మణ్, తొట్ల గంగారాం తదితరులు పాల్గొన్నారు

పాఠశాలకు కుర్చీల వితరణ

బోధన్: పట్టణంలోని తట్టికోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు శుక్రవారం చైతన్య డీఎడ్ కళాశాల ట్రెయినీ టీచర్లు రూ. 4వేలు విలువ చేసే ర్యాక్, ప్లాస్టిక్ చైర్లను వితరణ చేశారు. హెచ్ఎం లలిత తదితరులు ఉన్నారు.

బోధన్ సబ్ కలెక్టర్‌కు సత్కారం

బోధన్: పట్టణానికి నూతనంగా వచ్చిన సబ్ కలెక్టర్ వికాస్ మహతోను శుక్రవారం లయన్స్ క్లబ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించారు. బసవేశ్వర్‌రావు, ఐఆర్ చక్రవర్తి, శ్రీనివాస్‌రావు, నాగేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

భోజన ఏజెన్సీ కోసం వంటల పోటీలు

రెంజల్(బోధన్): రెంజల్‌లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో భోజన ఏజెన్సీ కోసం శుక్రవారం అధికారులు దరఖాస్తుదారులకు వంటల పోటీలు నిర్వహించారు. 9దరఖాస్తులు రాగా, రుచికరంగా వంట చేసిన వారిని గుర్తించి ఎంపిక చేస్తామని ఎంఈవో గణేశ్‌రావ్ తెలిపారు. ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, నిర్వాహకురాలు శ్యామల వంటలను పర్యవేక్షించారు.

విద్యార్థులకు క్రీడాదుస్తుల వితరణ

కమ్మర్‌పల్లి: మండలంలోని చౌట్‌పల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు శుక్రవారం పాఠశాల పూర్వ విద్యార్థులు క్రీడా దుస్తులను వితరణ చేశారు. కొమ్ముల హరీష్, మహేష్, రవీందర్‌రెడ్డి, రాజు, రెడ్డీస్ యూత్, 2000-01 ఎస్ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థులు, ఎంఈవో ఆంధ్రయ్య, మదు, నాగుల కమల తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

వేల్పూర్: మండల కేంద్రంలో పలువురు బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు రేగుల్లరాములు, జైడి నాగధర్‌రెడ్డి, బబ్బూరు ప్రతాప్‌రెడ్డి, పిట్లసత్యం, మహేశ్ తదితరులు ఉన్నారు.

నందిపేట్‌లో వైద్య శిబిరం

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శుక్రవారం ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో వృద్ధులకు వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వృద్ధులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి, మందులను అందజేశారు. అనంతరం హోమియోపతి వైద్యం కరపత్రాలను ప్రదర్శించారు. జిల్లా డీపీఎం వందనారెడ్డి, ఫార్మసిస్టు వింధ్య, పోశెట్టి, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు రేయిన్‌కోట్‌ల పంపిణీ

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ మున్సిపాలిటీ కార్మికులకు శుక్రవారం లయన్స్ క్లబ్‌ఆఫ్ బోధన్, ఆచన్‌పల్లి క్లబ్‌ల ఆధ్వర్యంలో రేయిన్‌కోట్‌లు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి, కమిషనర్ వెంకట నారాయణ, కౌన్సిలర్లు శ్రీకాంత్, ఇమ్రాన్, సత్యం, క్లబల ప్రతినిధులు చక్రవర్తి, సాంబిరెడ్డి, సత్యం తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ

ఎడపల్లి(బోధన్): మండలంలోని ధర్మారం గ్రామంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులకు శుక్రవారం తహసీల్దార్ ధన్వాల్ పట్టాలు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ సర్పయ్య, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

బోధన్: కేంద్రం ప్రభుత్వం తీసుకొస్తున్న వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని జమాతే ఇస్లామీ హింద్ పట్టణ, మండల ప్రతినిధులు కోరారు. ఈమేరకు వారు శుక్రవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ వికాస్ మహతోను కలిసి, వినతిపత్రం అందించారు. జమాతే ఇస్లామీ హింద్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

షీటీంకు సమాచారం ఇవ్వాలి

పెర్కిట్(ఆర్మూర్): ఎవరైన ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే షీటీంకు సమాచారం ఇవ్వాలని ఆర్మూర్ సబ్ డివిజన్ కానిస్టేబుళ్లు విఘ్నేష్, సుమతి తెలిపారు. మామిడిపల్లి కృష్ణవేణి హైస్కూల్‌లో శుక్రవారం వారు విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కానిస్టేబుళ్లు మాట్లాడుతూ.. ఈవ్‌టీజింగ్ బాధితులు 8712659795, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే క్యూఆర్ కోడ్ ద్వారా సైతం షీటీంకు సమాచారం ఇచ్చే విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ప్రిన్సిపల్ మహమ్మద్ మీనాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలకృష్ణరెడ్డి మృతికి సంతాపం

నవీపేట: తెలంగాణ ఉద్యమకారుడు జిల్లా బాలకృష్ణరెడ్డి మృతిపై జనవికాస్ సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు తెడ్డు పోశెట్టి శుక్రవారం సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ బీఆర్ఎస్ పటిష్టతకు విశేషంగా కృషి చేశారని ఆయన గుర్తు చేశారు.

రేషన్ డీలర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రెవెన్యూ డివిజన్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఈనెల 9 నుంచి 20లోపు దరఖాస్తులను ఆర్డీవో కార్యాలయంలో అందజేయాలన్నారు. ఖాళీల వివరాలు ఇవే..

మండలం	గ్రామం	రిజర్వేషన్
మాక్లూర్	కృష్ణానగర్	ఎస్టీ(మహిళ)
మాక్లూర్	వల్లభాపూర్	ఈడబ్ల్యుఎస్(ఓసీ)
మాక్లూర్	గొట్టుముక్కల	బీసీ–బీ(మహిళ)
నవీపేట	మోకన్‌పల్లి	బీసీ–సీ
నవీపేట	దర్యాపూర్	ఎస్టీ
నవీపేట	కోస్లి	ఎస్సీ
నవీపేట	నందిగాం	ఈడబ్ల్యుఎస్(ఓసీ)
నవీపేట	ధర్మారం	బీసీ–డీ(మహిళ)
నవీపేట	రాంపూర్	బీసీ–ఈ(మహిళ)
నవీపేట	ఫతేనగర్	బీసీ–ఏ
నవీపేట	మోకన్‌పల్లి	ఓసీ